# ఇక స్వచ్ఛాంధ్రప్రదేశ్

## బహిరంగ మల మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా ఎపి
## ఆత్మగౌరవంగా బతకడానికి స్వచ్ఛ ఆంధ్ర మిషన్ -జాతిపిత మహాత్మా గాంధికి ఎవరు సాటిలేరు
## ఎందరో త్యాగమూర్తుల త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం : సిఎం చంద్రబాబు




స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌కు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, నేతలు, ప్రజలు

**తిరుపతిరూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** బహిరంగ మల మూత్ర విసర్జన రహిత రాష్ట్రంగా నవ్యాంధ్ర ప్రదేశ్‌ను తీర్చిదిద్దమే లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆదివారం తిరుపతిలోని మహతి ఆడిటోరియంలో 'స్వచ్ఛ భారత్- స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలోని 110 మున్సిపాలిటీలు, 1368 గ్రామ పంచాయితీలను బహిరంగ మల మూత్ర విసర్జన ప్రాంతాలు ప్రకటించినట్లు తెలిపారు. ముందుగా జాతిపిత మహాత్మ గాంధి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్ర పటాలకు 2లో

Mon, 03 October 2016
epaper.vaartha.com//c/13663113

# ఇక స్వచ్ఛాంధ్రప్రదేశ్

(మొదటి పేజీ తరువాయి) నివాళ్ళు అర్పించా రు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ 110 పట్టణాలు 1000 గ్రామ పంచాయితీలు బహిరంగ మల మూత్ర విసర్జన రహిత ప్రాంతాలుగా సాధించిన సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధికి స్వచ్ఛ నివాళి అని పేర్కొన్నారు. ఎందరో త్యాగ మూర్తుల పోరాటాలు, త్యాగల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. మహానీయుల త్యాగ వల్ల స్వాతంత్ర్యం వచ్చినందున మనం ఈరోజు సుభిక్షంగా ఉన్నామని తెలిపారు. మహాత్ముడు జయంతిని దేశ వ్యాప్తంగా కులాలు మతాలకు అతీతంగా అందరం జరుపుకుంటామని తెలిపారు. దేశం కోసం జీవితాలను త్యాగం చేసిన మహానీయులను స్మరించుకుని, వారిని స్పూర్తిగా తీసుకొని చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. జై జవాన్, జైకిసాన్ అనే నినాదం ఇచ్చిన లాల్ బహుదూర్ శాస్త్రిని కూడా స్మరించుకోవాలని తెలిపారు.2014 అక్టోబర్ 2వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్వచ్ఛభారత్‌కు పిలుపునిచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కూడా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్‌కు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. దేశంలోని పదిమంది ముఖ్యమంత్రులతో కూడిన నీతి అయోగ్ కమిటీకి తనని ఛైర్మెన్‌గా నియమించారని తెలిపారు. చెత్త చెదారాలను ఎరివేయడానికి రాష్ట్రంలో 10 వేస్ట్ శాలీడ్ మేనేజ్‌మెంట్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎనర్జీ ప్లాంట్స్ ద్వారా వర్మి కంపోస్టు ఎరువును తయారు చేసి రైతులకు సబ్సీడి కింద అందిస్తామని తెలిపారు. చెత్తను ఎరివేయడానికి కేంద్రం అన్నిటిపైన సెస్ విధించాలన్నారు. దేశంలోనే మొట్టమెదటిసారిగా 110 పట్టణాలు, 1368 గ్రామ పంచాయితీలను ఓ.డి.ఎఫ్‌లుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. 2018 సంవత్సరము అక్టోబర్ 2నాటికి వందశాతం మరుగుదొడ్లు నిర్మాణం చేపడతామని తెలిపారు. మరుగుదొడ్డి ఆత్మగౌరం అని నామకరణం చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కపాడలన్నారు. రాష్ట్రంలో ఉన్న తిరుమలకు ప్రతిరోజు లక్ష మంది భక్తులు వస్తారని, తిరుమల కొండ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంటుందని స్వయాన ప్రధాని మోదీ తెలిపారని పేర్కొన్నారు. అందరూ తిరుమలను ఆదర్శంగా తీసుకొని స్వచ్ఛతవైపు నడవాలని ప్రధానమంత్రి సూచించారని తెలిపారు.

దోమల వల్ల అనర్థాలు ఎక్కువ జరుగుతున్నాయని, ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభుతున్నాయని, అందుకు దోమలపై దండయాత్రను ప్రకటించామని తెలిపారు. అన్నిశాఖలను సమన్వయం చేసి దోమల నివారణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కృష్ణా పురస్కరాలను సమర్థవంతంగా నిర్వహించామని తెలిపారు. రాయలసీమలో వేరుశనగ పంట ఎండకుండా రెయిన్‌గన్స్‌తో నీటి తడి ఇచ్చి పంటను కాపాడినట్లు తెలిపారు. మనిషి మానసికంగా ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 54 లక్షల మరుగుదొడ్లు నిర్మించినట్లు తెలిపారు. ఇంకా 46 లక్షల మరుగుదొడ్లను నిర్మించాలని తెలిపారు. ఓ.డి.ఎఫ్ ప్రజలలో అవగాహన కల్పించి, స్వచ్ఛకు సహకరించిన విద్యార్థులకు గ్రేస్ మార్కులు కేటాయిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించుకొని వినియోగించుకోవాలని తెలిపారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 కేటాయిస్తుందని తెలిపారు. 13, 14 ఫైనాన్స్ కమీషన్స్‌లో ఎక్కువ నిధులు పారిశుధ్యానికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పంచాయితీలో అంగన్‌వాడీ, పంచాయితీ, ఇతరత్ర అవసరాలకు భవనాలు నిర్మించుకొనుటకు నిధులు ఉన్నాయని తెలిపారు. డబ్బులకు కొదవలేదన్నారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, సాంకేతికతను వినియోగించుకొని ముందుకు సాగాలని తెలిపారు. దేశంలోనే రెండు అంకెలు సాధించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుందన్నారు. గత సంవత్సరము 4వేల కిలోమీటర్ల సిసి రోడ్లు ఏర్పాటు చేసామని, ఈసంవత్సరం 5వేల కిలోమీటర్ల రోడ్డును నిర్మించామని తెలిపారు. అందరికి సబ్సీడి కింద ఎల్ఇడి బల్బులు ఇచ్చినట్లే ప్రతి ఇంటికి గ్యాస్‌ను సరఫరా చేస్తామని తెలిపారు. చెత్తను సేకరించడానికి సిబ్బందిని నియమించి పరిశుభ్రతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. మురుగునీరు తొలగింపుకు ప్లాంట్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి శనివారం మధ్యాహ్నం నుండి స్వచ్ఛతవైపు ఆలోచించాలని పేర్కొన్నారు. చత్తిస్‌గడ్‌కు చెందిన ధర్మతేజ కార్టులనుతో రూపొందించిన మల్లిగాడి మరుగుదొడ్డి పుస్తకం బాగుందని, పాఠశాలకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

### -మరుగుదొడ్డి లేకుంటే స్థానిక ఎన్నికలకు అనర్హులు

మరుగుదొడ్డి లేని వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయడానిక అనర్హులని తెలిపారు. మరుగుదొడ్డి లేని వ్యక్తులు స్థానిక సంస్థల ఎన్నికల పోటీకి అనర్హులుగా చట్టం తెస్తామని తెలిపారు. మహిళ ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరై ఉందన్నారు.

### -స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ

స్వచ్ఛ ఆంధ్రపై మేయర్లు, మున్సిపల్ కమిషనర్స్,సర్పంచ్, కార్యధర్శులచే ప్రతిజ్ఞ చేయించారు. ' నేను బహిరంగ మల మూత్ర విసర్జన చేయను. ఇతర ఆరోగ్యలకు భంగం కలిగించను. మల విసర్జనకు మరుగుదొడ్డినే వినియోగిస్తాను. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తాను. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతాను. మా గ్రామం స్వచ్ఛతకు, దేశ స్వచ్ఛతకు నావంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్రకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. స్వచ్ఛంధ్ర కార్యక్రమానికి ప్రజల నుండి స్పందన బాగుందని తెలిపారు. ఈకార్యక్రమం అమలులో అనుమతులకు సాంకేతిక సమస్యలు, నిధుల విడుదలలో ఇబ్బందులు ఉన్నట్లు సిఎం దృష్టికి తెస్తున్నామని తెలిపారు. పురపాలక శాఖ మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని 110 మునిసిపాలిటీలను ఓ.డి.ఎఫ్‌గా డిక్లర్ చేసినందుకు చాలా సంతోసంగా ఉందన్నారు. అన్ని గ్రామాలు, పట్టణాలలో స్వచ్ఛతను తీసుకురావటానికి ముఖ్యమంత్రి దిశనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. అటవీశాఖ మంత్రి బొజ్జ గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ దోమలపై దండయాత్ర అనే వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేట్టారన్నారు. రాష్ట్ర పంచాయితీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం అభివృద్ది చెందితే దేశం అభివృద్ది చెందుతుందన్నారు. జాతిపిత మహాత్మగాంధి సూచనలకు అనుగుణంగా మనందరం అంకిత భావంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పిస్తూ,.గ్రామాలలో ఆస్తులు ఏర్పరుస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామ పంచాయితీలో సిసి రోడ్ల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కిమిడి మృణాళిని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను దోమలు రహిత రాష్ట్రంగా చేయాలని ముఖ్యమంత్రి సంకల్పం పెట్టుకున్నారని తెలిపారు. ఈ సంకల్పాన్ని ప్రజలు నేరవేర్చాలని తెలిపారు. పురపాలక ప్రత్యేక కమీషనర్ కరికాలవలన్, పంచాయితీ రాజ్ కమీషనర్ రామాంజనేయులు స్వచ్ఛంధ్ర కార్యక్రమాలను వివరించారు.అనంతరం కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు ప్రసంగాన్ని వీడియో ద్వారా ప్రసారం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపి శివప్రసాద్, ఎమ్మెల్యేలు సుగుణమ్మ తలారి ఆదిత్య, శంకర్, ఎమ్మెల్సీ గాలి ముద్దుకృష్ణమనాయుడు, టిటిడి ఛైర్మెన్ చదలవాడ కృష్ణమూర్తి, జడ్పిఛైర్‌పర్సన్ గీర్వాణి, కలెక్టర్ సిద్దార్థజైన్, మున్సిఫల్ కమీషనర్ వినయ్‌చంద్, వివిధ జిల్లా మున్సిఫల్ కమీషనర్లు, మేయర్లు, సర్పంచ్‌లు, పంచాయితీ కార్యధర్శులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌లో చిక్కుకున్నముఖ్యమంత్రి

నిలిచిపోవడంతో సెక్యూరిటీ సిబ్బంది హడావిడిగా సిఎం వాహనాన్ని చుట్టేశారు. మరికొన్ని నిమిషాల్లో పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్‌చేసి కాన్వాయ్‌ను కదిలించారు. ముఖ్యమంత్రి జిల్లా పర్యటన సందర్భంగా ముందురోజు జిల్లా కలెక్టరు,అర్బన్ ఎస్పీ ట్రయన్‌రన్ చేపట్టారు. అదే రూట్లో కాన్వాయ్‌ని వెళ్లకుండా దారి మళ్లడానికి కారణాలు ఏమిటో విశ్లేషించుకోవాల్సి వుంది. జడ్‌ప్లస్ రక్షణ వున్న ముఖ్యమంత్రి విషయంలోనే ఇలా జరిగితే ..సామాన్యుల పరిస్థితి ఏమిటో ఊహించవచ్చు.